ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులు గురువారం 18వ రోజు నిరసన కార్యక్ర మాలు కొనసాగిం చారు. ఇందులో భాగంగా స్థానిక రీజనల్ జేఏసీ ఆధ్వర్యంలో పరిశ్రమ సి కార్యాలయం వద్ద మధ్యాహ్నం 12.30 నుండి 1.30 వరకు గంటపాటు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి, జెన్‌కో యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 163 జీవోను అమలు పరిచి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల నుంచి వివిధ రూపాలలో సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 163 జీవోను కొంత మందికి మాత్రమే వర్తింప చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం దిశగా జెన్‌కో యాజమాన్యం చొరవ చూపాలని వారు కోరారు. కాంట్రాక్టు కార్మికుల ఉద్యమానికి పరిశ్రమలోని కార్మిక, ఉద్యోగ సంఘాలు తమ మద్దతును ప్రకటించాయి.

దివ్యాంగుల సేవే మాధవ సేవ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దివ్యాంగులకు సేవ చేసిన దేవుడికి సేవ చేసినట్లేనని, ప్రభుత్వం వికలాంగులను అన్ని విధాలా ఆదుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ 63వ దివ్యాంగుల వారోత్సవం సందర్భంగా కడప వైయస్ ఆర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమ సమా వేశంలో గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, సింగారెడ్డి కీర్తి చంద్రా రెడ్డి, వీహెచ్‌పియస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్‌లు మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వికలాంగులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఇజ్రాయులకు పెంచాలని శారీరక వికలాంగులకు రోష్టర్ పాయింట్ టు టాప్ టెన్‌లో పెట్టాలని రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలపై వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ ఆదేశాలు మేరకు రెండు రాష్ట్రాల్లో దశ నిర్దేశాన్ని కార్యచరణ ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల్లో కూడా కమిటీని ఏర్పాటు చేసి త్వరలోనే ఉద్యమాలకు శ్రీ కారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాతయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, నగర అధ్యక్షుడు బి. ప్రసాద్ దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ యువత తస్మాత్ జాగ్రత్త

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్ ఆంధ్రప్రదేశ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చి డ్రగ్స్ ,గంజాయి లో వాడకంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నెంబర్ వన్ స్థానంలో వుండ టానికి భాధ్యత వహిస్తూ సీఎం వైఎస్ జగన్ యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం మాని యువతను డ్రగ్స్ కు బానిసలుగా చేస్తున్న జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు లేదని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివలు తీవ్రంగా విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువగా లభిస్తుండటం ప్రమాదకరమైన సంకేతం అని, ముఖ్యంగా రాష్ట్ర యువత ఈ విషయాలను తీవ్రంగా పరిగణించి వీటికి బానిసలు కాకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, 44 వ డివిజన్ ఇంచార్జ్ ఖాజాపీర్, తెలుగు యువత నాయకులు ఉదయ్, అర్జున్, ప్రవీణ్, నితిన్ పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై ఎంపీపీ సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని రేకులకుటం-1, 2, డిరసవంచ, డి.నేలటూరు, నాగిశెట్టిపల్లె పంచాయతీలలోని అభివృద్ధి పనులపై ఎంపీపీ వీరనారాయణ రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ పంచాయతీలలోని గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై మొదటి విడతగాఈ పంచాయతీలు ఎంపిక చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామాల అభివృద్ధి చెందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గ్రామాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గ్రామ స్వరాజ్యమే తమ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. 9రకాల అభివృద్ధి పనులపై తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కేంద్ర కార్యకర్తలు, ఈఓపీఆర్డి జాన్‌కెనడి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : డాక్టర్ ఎస్‌వివి ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రసాద్ 15వ వర్ధంతి వేడుకలను ట్రస్ట్ చైర్మన్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి గురువారం ఘనంగా నిర్వహించారు. ఓబులాపురం సమీపంలోని వివేకానంద వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించి కొన్ని వైద్య సలహాలు ఇచ్చారు అలాగే పోరుమామిళ్ల పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదములను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది అని మా తండ్రిగారైన డాక్టర్ ప్రసాద్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆయన మరణానంతరం ఆయన అడుగు జాడలలో డాక్టర్ ఎస్ వి వి ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం నందు ట్రస్టు సభ్యులు బండి వెంకట్, శెట్టెం ప్రతాప్, వసంత, శ్రీధర్, ప్రసాద్, మధు, నాగేంద్ర, మద్దిలేటి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పాదయాత్రకు మద్దతుగా ఏఐటియుసి బైక్‌ర్యాలీ

విశాలాంధ్ర-బద్వేల్ : కడప జిల్లా జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు పాదయాత్ర నిర్వహించాలని ఈ పాదయాత్రకు మద్దతుగా బద్వేల్ పట్టణంలో ఏఐటీయూసీ ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించిన ప్పటి నుండి ఇప్పటివరకు ఐదు మంది ముఖ్యమంత్రులు మారారే తప్ప కడప ఉక్కు పరిశ్రమ మాత్రం ప్రారంభానికే పరిమితమైన తప్ప ఉక్కు పరిశ్రమ ఏం మాత్రం మారలేదన్నారు. ఇప్పటికైనా మాట తప్పని మడం తిప్పని ఇప్పటి సీఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో కన్నెతీర్థం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఇందులోవివిధ పార్టీలు ప్రజాసంఘాలు కార్మికులు విద్యార్థులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు జకరయ్య, చంద్రమోహన్ రాజు, బాలు, వెంకటరమణ, పివి రమణ, జీవెల్ నరసింహ, ఇమ్మాను యేలు,పెంచలయ్య, నాగేష్, శ్రీను, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్ రవీంద్ర ఏఐవైఎఫ్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

17వ రోజుకు చేరిన రిలే దీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఆర్టీపీపీలో భూ నిర్వాసితులు తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ కొనసాగిస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం 17వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో డి.శిరీష, పి.సువర్ణ, ఎ.మేరీ పాల్గొన్నారు. 17 రోజులుగా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులు ఆందోళన కొనసాగిస్తున్నా స్పందించేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ నిర్మాణానికి తాము భూములను దారాదత్తం చేశామని ఆ నేపథ్యంలో ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

పుల్లగూర వారి వివాహ వేడుకలో నాయకుల సందడి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పలు గ్రామాలలో వివాహ వేడుకలలో ఘనంగా నాయకుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మండలం పరిధిలోని సి.గోపులాపురం గ్రామంకు చెందిన పుల్లగూర రామకృష్ణ కుమార్తె నిహారిక, నరసింహులు వివాహం పెద్ద చెప్పలిలోని పెళ్లికుమార్తె స్వగృహం వద్ద వివాహానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. వల్లూరు మండలంలోని శీతోరుపల్లె గ్రామానికి చెందిన వెన్నపూస సుబ్బారెడ్డి వివాహ వేడుకల్లో టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన మండలంలోని తురుకపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి గారి రాఘవరెడ్డి కుటుంబంలో జరిగిన వివాహానికి మండలంలోని దాది రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కమలాపురం సాయిబాబా ఆలయంలో ఇట్టం హనుమంతు యాదవ్ కుమారుడు వివాహానికి హాజరైన వధూవరులను పుత్తా నరసింహారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సూర్య సుబ్బారెడ్డి, ఐ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, వర్కింగ్ జర్నలిస్టులు జె డబ్ల్యు జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్ బాబు. రవి. మస్తాన్ సుబ్బారెడ్డి మీగడ రఫీ. జాషువా బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ దళిత వేదిక ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పట్టణంలో గురువారం ఎపి దళిత వేదిక ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ కమిటి ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపకులు వంగిపురం రెడ్డన్న వారి ఆదేశాల మేరకు బద్వేలు నియోజక వర్గం అభివృద్ధి కమిటీ ఏర్పాటు లో భాగంగా మండల కమిటీల నియామకం ప్రక్రియ ప్రారంభించారు. పోరుమామిళలో ఆంధ్రప్రదేశ్ దళితవేదిక జిల్లా కన్వీనర్ చిన్నఓబిగాండ్ల ఓబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఓద్దెహోగు యోహాను మాట్లాడుతూ దళిత వేదిక ఆధ్వర్యంలో యస్.సి. నియోజక వర్గ అభివృద్ధి కమిటీలు ఏర్పాటుపై దళిత ప్రతినిధులకు వివరించారు. దళితులు ఎదుర్కొంటున్న పలుసమస్యలను వివరిస్తూ సమస్యల పరిష్కారానికి వేదికగా బద్వేలు ప్రాంత దళితుల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల దళిత వేదిక అధ్యక్షులుగా ముండ్ల పాటి ప్రకాశం, ఉపాధ్యక్షులుగా లక్కినేని రాముడు, కార్యదర్శిగా బొజ్జ చిన్నయ్య, సహాయకార్యదర్శిగా కొమ్మునూరి ప్రకాశం, కోశాధికారిగా కస్పరాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ సంపాదనే లక్ష్యంగా టీటీడీ నిర్వహణ : టీడీపీ

విశాలాంధ్ర కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని టీడీపీ కార్యాలయంలో టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డిలు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం జగన్ కుటుంబీకులను తితిదే చైర్మన్ నియమించుకొని అక్రమ సంపాదన లక్ష్యంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో బీసీలకు పెద్దపీట వేసి ఐదేళ్లలో ఇద్దరు బీసీలను చైర్మన్ ను చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. సామాన్య భక్తులు తిరుమలకు వెళ్లి దర్శనం చేసుకోవాలంటే రూ. 300 నుండిరూ. 500 సాధారణ టికెట్లు తీసుకొని దేవుని దర్శించుకోవలసిన పరిస్థితి ఇతర టికెట్ల ధరలు భారీగా పెంచి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం సామాన్య మధ్యతరగతి భక్తులకు దేవుని చూసేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో బీసీలకు ఏం చేశావని జయహో బిసి కార్యక్రమం నిర్వహించావని ప్రశ్నించారు. పవర్ లేని పదవులు ఇచ్చి, నిధులు లేని కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించి పేరుకు మాత్రమే బీసీలకు పదవులు ఇచ్చారని, అన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా బీసీ ప్రజలు బీసీ సామాజిక వర్గం అంతా తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని ఆశాభావం వ్యక్తపరిచారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బీసీలందరూ చంద్రబాబు నాయుడుకి ఓటు వేసి వైసిపి పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్‌యాదవ్, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, మండల బీసీ నాయకులు గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు లో ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర- జమ్మలమడుగు: జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ మేఘన క్లినిక్ వారు జమ్మలమడుగు పట్టణంలోని ముద్ద నూరు రోడ్డులో గల డాక్టర్ ఆర్థర్ నర్సింగ్ హోమ్ నందు డిసెంబర్ 11న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఉచిత ఓపిని ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపు పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఈ హెచ్ ఎస్ ,ఆరోగ్య భద్రత ఆరోగ్య సహాయత, సాఫ్ట్ వేర్ ,బ్యాంకు అన్ని ప్రవేట్ ఇన్సూరెన్స్ గల వారి కుటుంబ సభ్యులకు మోకాళ్ళ ఆపరేషన్ ఉచితంగా చేయబడునని వారు తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపు నందు కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ ఎం కృష్ణచైతన్య ఎంబిబిఎస్ ,ఎంఎస్, ఆర్థో నిమ్స్ హైదరాబాద్ వారు పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భం గా డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ సర్జరీ తర్వాత ఫిజియోథెరపీ చాలా ముఖ్యమన్నారు లేకపోతే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయని తెలియజేయాలని క్యాంపు ఉద్దేశం అన్నారు. మోకాళ్ళ నొప్పులు రాకుండా కాల్షియం లభించే ఆహారం తీసుకోవాలన్నారు. అలాగే చిన్నచిన్న ఎక్ససైజ్ వలన వచ్చే లాభాలను వివరిస్తామన్నారు.అలాగే మా హాస్పిటల్ నందు పక్షవాతం వచ్చిన వాళ్లకు మేము హాస్పిటల్ అడ్మిట్ చేసుకొని పూర్తిగా నయం చేసి ఇంటికి పంపించేందుకు కృషి చేస్తామన్నారు. ఇలా ఎంతో మంది పేషంట్ లకు నయం చేశామని ఆమె వివరించారు. ఈ ఉచిత ఫిజియోథెరపీ మెడికల్ క్యాంప్ ను జమ్మలమడుగు, పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

హిమాచల్ ప్రదేశ్ విజయ పరంపర కొనసాగిస్తాం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : హిమాచల్ ప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల లో కాంగ్రెస్ అత్య ధిక స్థానాల తో దూసుకు పోతున్నదని, ఈ విజయ పరంపరను కాంగ్రెస్ భవిష్యత్తు లోను కొనసాగిస్తుందని, కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనతో ప్రజలు విసుగెత్తి ఉన్నారని, రాబోయే ఎన్నికలలో కచ్చితంగా ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడతార న్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తామన్నారు. 2024 లో రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మంచి ఫలితాలను ఇస్తున్నదని అన్నారు. భారత్ జోడో యాత్ర పూర్తి అయ్యేలోగా ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తో పాటు నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి సాదికలి , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు,పాల్గొన్నారు.

పులివెందులలో బీసీల ప్రాధాన్యత ఏమిటి..!

ప్రొటోకాల్‌ను దిక్కరిస్తున్నది వైఎస్ కుటుంబ సభ్యులే- సమాధానం చెప్పాలంటూ టీడీపీ డిమాండ్

విశాలాంధ్ర-పులివెందులు: పులివెందుల పట్టణంలో బీసీలకు వైఎస్ కుటుంబ సభ్యులు ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో సీఎం జగన్ చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. వాస్తవంగా ఇక్కడ ప్రొటోకాల్‌ను దిక్కరిస్తున్నది వైఎస్ కుటుంబ సభ్యులుకాదా అని వారు ప్రశ్నించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో గురువారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ చైర్మన్‌గా వరప్రసాద్ నియమితులయ్యారన్నారు. అయితే వరప్రసాద్‌కు ఏ ఒక్కరోజు కూడా ప్రొటోకాల్ ప్రాధ్యాతనివ్వలేదన్నారు. పేరుకే చైర్మన్ వరప్రసాద్ అని డామినేషన్ అంతా వైఎస్ మనోహర్‌రెడ్డి చేస్తున్నారన్నారు. వార్డు పర్యటనల తదితర విషయాలలో చైర్మన్ వరప్రసాద్‌కు ప్రాధాన్యతనివ్వకుండా వారే డైరెక్టరుగా డామినేషన్ చేస్తున్నారన్నారు. ప్రతి కార్యక్రమంలో వైఎస్ మనోహర్‌రెడ్డి పేరు ప్రపథమంగా ఉంటుందని ఆ తర్వాతే వరప్రసాద్ పేరు ఉంటుందని, ఇదే వైఎస్ కుటుంబ సభ్యులు బీసీలను గౌరవించే విధానామా అంటూ రామగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చారంటూ ఆ పార్టీ మంత్రులు, నాయకులు గగ్గోలు పెడుతున్నారని, ఇలాంటి సమయంలో ఒక్క పులివెందులను ఉదాహరణ తీసుకుంటే ముఖ్యమంత్రి లేదా వైఎస్ కుటుంబ సభ్యులు బీసీలపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో పులివెందుల సెంటిమెంటు రామగోపాల్‌రెడ్డి కి కూడా కలిసొస్తుందన్నారు. టీడీపీ పాలనలో మొదట సతీష్‌రెడ్డికి శాసన మండలి సభ్యుడిగా అవకాశం వచ్చిందని, ఆయన అనంతరం తనకు ఎమ్మెల్సీ అవకాశం దక్కిందన్నారు. ఈ తరహాలో చూస్తే రాబోవు శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా రామగోపాల్‌రెడ్డి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా చేసిన వాటినే మరమ్మతులు చేస్తున్నారన్నారు. ఎక్కడా చూసినా అవినీతి రాజ్యమేలుతోందన్నారు. పులివెందుల పట్టణంలో జరుగుతున్న కోట్లాది అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులు చేస్తున్నారన్నారు. యధేచ్ఛగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వం ప్రజా కోర్టులో దోషిగా నిలబడుతుందని, అందుకు అధికారులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు కొమెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పౌర్ణమి కల్యాణం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రాచీనమైన శిల్ప సంపదకు నిలయమైన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో మాఘమాస పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి కల్యాణం వైభవంగా జరిగిం ది. గురువారం పౌర్ణమి సందర్భంగా వేకువజామున ఉత్సవమూర్తులను కల్యాణ మండపం వద్ద వేదపండితులు తెచ్చి సీతారామలక్ష్మణులకు గణపతిపూజ, హెూమం, వేదమంత్రాలతో పచ్చని పందిళ్ల మధ్య వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణానికి పెద్ద ఎత్తున నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తులకు అన్నప్రసాద సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నటేష్‌బాబు, సూపరింటెండెంట్ వెంకటేశమయ్య, ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు, అధికారులు గంగులయ్య, పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలకు పెద్దపీట: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలకు పెద్దపీట వేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. గురువారం నగరంలోని 39 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్. షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్. కమాల్ బాషా ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం- 2 పరిధిలోని మోచంపేట,మాసీమ బాబు వీధి, చిలకలబావి వీధుల లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ కార్పొరేటర్ షేక్. షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్. కమాల్ బాషా, వైకాపా నాయకులు మాసీమ బాబు, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, ఎస్ఆర్ఐ తోట కృష్ణ, పసుపులేటి మనోహర్, దాసరి శివ, మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుబాటులోకి అర్జున్ ఆర్కిటెక్ట్స్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్జీవో కాలనీ లో గడికోట సుష్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్జున్ ఆర్కిటెక్ట్స్ నూతన కార్యాలయాన్ని ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి లు ప్రారంభించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ నగరాల కు దీటుగా కడప నగరంలో కూడా ఆర్కిటెక్ట్స్ డిజైన్ సేవలు ఈ ప్రాంత వాసులకు అందించాలని సదుద్దేశంతో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం కడపలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అని గడికోట సుస్మాను అభినందించారు. అలాగే అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబులు శరవాణి ద్వారా గడికోట సుష్మ సిబ్బందికి కార్యాలయం ప్రారంభ సందర్భంగా అభినందనలు తెలిపారు.అనంతరం అర్జున్ ఆర్కిటెక్ట్స్ అధినేతలు గడికోట సుష్మ, ప్రమోద్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రధాన కార్యాలయం బెంగళూరులో కలదని ఏడు సంవత్సరాల అనుభవంతో 70 పైన ప్రాజెక్టులు కర్ణాటక హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా ప్రాంతాలలో ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రాంతాలలో కార్పొరేటు దీటుగా నగరాలు దీటుగా బిల్డింగ్, కమర్షియల్, రెసిడెన్షియల్, ఇంటీరియర్, హాస్పిటల్స్,, హెూటల్స్ తదితరవాటికి ప్రాజెక్టు డిజైనర్ సర్వీసు ఇప్పుడు కడప ప్రాంతానికి చెందిన తాము ఈ కడుప జిల్లా వాసులకు కొత్త కొత్త డిజైన్లతో అర్జున్ ఆర్కిటెక్ట్స్ డిజైనర్స్ సర్వీసులు కలదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మల్లికార్జున, తరుణోద రెడ్డి, స్వప్న బార్ మోహన్ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ వెంకట్రాంరెడ్డి, శంకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే స్థల పరిశీలన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సియస్ఐ చర్చి ఆవరణంలో వున్న 16 ఎకరాల స్థలాన్ని కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి పరిశీలించారు. ఈనెల 23వ శుక్రవారం వైయస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో జరగబోయే సీఎం వైఎస్ జగన్ భారీ బహిరంగంగా సభకు స్థల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని జంగంపల్లి వద్ద గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే సియస్ఐ చర్చి ఆవరణంలో గతంలో దివంగత సియం రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు బహిరంగ సభలు ఏర్పాటు చేసిన స్థలంను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు ఉత్తమ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్సి పుల్లారెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ సభ్యుడు హిదాయతుల్లా, నగర వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి, మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎం.వి సుబ్బారెడ్డి ఆర్విఎస్ఆర్, కుప్పూరి మోహన్ రెడ్డి,. కొర్రపాడు సుధీర్ సిఐ సత్యబాబు. ఎస్ఐ చిన్నపెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్ని వర్గాల పేద ప్రజల శ్రేయస్సు కోరే, కనిపించే దేవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. గురువారం స్థానిక ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆరోగ్యశ్రీని తన తండ్రిగారైన దివంగత వైఎస్ఆర్ఆరోగ్య శ్రీ పథకాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి లక్షలాది మందికి ప్రాణదాతగా మారడం జరిగిందన్నారు. నవంబర్ 1 వ తేదీ నుండి సుమారుగా 3000 పైచిలుకు వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుతం మన రాష్ట్రంలో అమలడం గొప్ప విషయం అన్నారు. అందులో భాగంగానే గురువారం 5 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ. 22 లక్షల, 13 వేలు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. గతంలో క్యాన్సర్ వ్యాధి చికిత్స కు రూ. 2 లక్షలకు పరిమితి ఉండేదని ప్రస్తుతం హద్దు లేకుండా ఉచితంగా చికిత్స పూర్తి అయ్యేంతవరకు ఉందని అన్నారు. ప్రజలు ఇవన్నీ గమనించి మన మనసున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అహమ్మద్ బాషా, ఉమెర్, జహీర్, తోటకృష్ణ, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్,షంషేర్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ నిర్మాణానికై మలిదశ పోరాటం

నేటి నుండి ఈ నెల 13 వరకు పాదయాత్ర- కన్నెతీర్థంలో ప్రారంభమై కడపలో ముగింపు-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నడక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాలోని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పునాదిరాయికి నోచుకున్న ఉక్కు పరిశ్రమ నిర్మాణం పనులు ఎందుకు ప్రారంభం కాలేదో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పదు. అదిగో, ఇదిగో అంటుందే తప్ప పనుల విషయంలో స్పష్టతనివ్వడం లేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోగాలి జనార్ధన్‌రెడ్డి సారధ్యంలో బ్రహ్మణి ఉక్కు కర్మాగారం నిజానికి 30శాతం మేర పనులను పూర్తి చేసుకున్న పిదప వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దుర్మరణం, గాలి జనార్ధన్‌రెడ్డిపై కేసులు, కర్మాగారం పనుల నిలిపివేత అంశాలు అందరికీ తెలిసిందే. అనంతరం రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన కడప ఉక్కు కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిన పిదప గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్‌నాయుడు ఆమరణ నిరాహారదీక్షను చేపట్టడం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పరిశ్రమను నిర్మిస్తామని చెప్పడం తెలిసిందే. 2019 ఎన్నికలకు ముందు ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో తప్పక నిర్మిస్తామంది.ఆ మేరకు జమ్మలమడుగు మండలం కన్నెతీర్థం వద్ద కర్మాగారానికి 2019 డిసెంబరు 23వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు. సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు గ్రామాల మధ్యలో 3,148.68 ఎకరాల్లో రూ.11606 కోట్లతో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ అవసరాల కోసం గండికోట జలాశయం నుండి రెండు టీఎంసీల నీటిని కేటాయిస్తూ అప్పట్లో ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఉక్కు తయారీలో ముడి సరుకు అయిన ఇనుప ఖనిజం సరఫరాకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థతో ఒప్పందం కూడా పూర్తయింది. ఏడాదికి మూడు మిలియన్ టన్నుల సామర్థ్యంతో వివిధ ఉక్కు ఉత్పత్తుల తయారీకి ఎస్ఆర్ స్టీల్ ముందుకు రావడంతో భాగస్వామ్య సంస్థగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందుకు మొత్తం రూ.11606 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. తొలి దశలో ఏడాదికి కనీసం 10లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. 2024 మార్చి 31 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంది. కానీ క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ఈ మారు కూడా రాష్ట్ర బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పుకున్నారు. ఇదివరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన శిలాఫలకం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మలిదశ పోరాటంలో భాగంగా శుక్రవారం నుండి ఆయన కన్నెతీర్థం నుండి పాదయాత్రను చేపడుతున్నారు. అయితే జిల్లా పోలీసు యంత్రాంగం పాదయాత్రకు అనుమతి నిరాకరించడం గమనార్హం. నిబంధనల మేరకు సీపీఐ నేతలు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు డీఎస్పీలకు తమ పాదయాత్ర రూటుమ్యాప్ ఇచ్చినప్పటికీ అధికారికంగా అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమనే వాదన బలంగా వినిపిస్తోంది. ఈనేపథ్యంలో సీపీఐ నేతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం పాదయాత్రకు అనుమతి ఇవ్వడంతో శుక్రవారం యధావిధిగా కన్నెతీర్థం శిలాఫలకంవద్ద నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా పాదయాత్రకు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డితో పాటు ఆ పార్టీ జిల్లా యంత్రాంగం భాసటగా నిలుస్తోంది.

15న భారీ జాబ్ మేళా

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐలో ఈనెల 15న భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు చెప్పారు. ఆయన మాట్లాడుతూ బెంగళూరు లోని ఇనోదయ ప్రెసిపేరెట్ ప్రయివేటు లిమిటెడ్ ఏజెన్సీ వారు బెంగళూరులోని 20 ప్రముఖ కంపెనీలతో సమన్వయం చేసుకొని ఆయా కంపెనీలకు వివిధ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి 15వ తేదిన వేంపల్లె ఐటిఐకి వస్తున్నట్లు చెప్పారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ డిప్లమా మరియు డిగ్రీ చేసిన నిరుద్యోగ అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు తో ఇంటర్వ్యూకు హజరు కావచ్చు అని జీతా భత్యాలు అనుభవ కంపెనీ ప్రాధాన్యతను బట్టి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు 15వ తేది ఉదయం 9 గంటలకు వేంపల్లె ఐటిఐకి వచ్చి ఇంటర్వ్యూకు హజరు కావాలని కోరారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-రాజుపాళెం : వెల్లాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తాళ భజన పోటీల్లో గెలుపొందిన వారికి ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, వైఎస్సార్సీపీ నాయ కుడు కానాల బలరామిరెడ్డి, దాతలు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.20 వేలను ఎర్రగుంట్ల కేవీ సుబ్బారెడ్డి, రెండో బహుమతి రూ. 15 వేలను గాదెగూడూరు బాల వెంగళరెడ్డి కుమారులు, మూడో బహుమతి రూ.12 వేలను శివశంకర్ రెడ్డి, నాలుగో బహుమతి రూ.10 వేలను మధుసూదన్రెడ్డి, ఐదో బహుమతి రూ.8 వేలను శివరామసుబ్బా రెడ్డి, ఆరో బహుమతి రూ.6 వేలను హర్షవర్ధన్ రెడ్డి, 7వ బహుమతి రూ.5 వేలను గోపల్లె వెంకట సుబ్బారెడ్డి, 8వ బహుమతి రూ.4 వేలను కుమ్మర పల్లె జయరామిరెడ్డి, 9వ బహుమతి రూ.3 వేలను పగిడీల సుదర్శన్రెడ్డి, 10వ బహుమతి రూ.2 వేలను, 11వ బహుమతి రూ.1000ను పగిడేల కోదండరామస్వామి భజన సంఘం సభ్యులు గెలుపొందిన వారికి అందించారు.

పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-మైదుకూరు : పట్టణంలో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో పలు చోట్ల విద్యార్థులకు, మహిళ లకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి రాయల కూడలి వరకు పొదుపు సంఘాల మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఇందిరమ్మ కాలనీలో మహిళలతో సామూహిక చేతులు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మెప్మా టీఈ మహాలక్ష్మి, సీఓ సుబ్బరాయుడు, ఈ ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం పోరాడాలి

విశాలాంధ్ర-మైదుకూరు : ఎస్సీ వర్గీకరణ కోసం జరిపే అంతిమ పోరాటం లో మాదిగలంతా పాల్గొనాలని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బి. బెనర్జీ అన్నారు. బుధవారం మైదుకూరులో పోరాట సన్నాహక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా బెనర్జీ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే శీతా కాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న పాలమూరు యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ జరుగుతుందన్నారు. ఇందులో మాదిగ విద్యార్థులు పాల్గొనాలని ఆయన పిలుపుని చ్చారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి గుడిసెనపల్లె నరసింహ మాదిగ, వైఎస్సార్ జిల్లా కన్వీనర్ వెం కటేష్ మాదిగ, ఓబులేసు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జోనస్, జయచంద్ర, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ నిల్వ చేసిన వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర-దువ్వూరు : మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని మం గళవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టు కున్న విషయం తెలిసిందే. 21 రేషన్ షాపుకు చెందిన బియ్యం అని రెవెన్యూ అధికారులు తెలిపారు. షేక్ మాబుషరీఫ్పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేం ద్రారెడ్డి బుధవారం తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని మైదుకూరు గోడౌనక్కు తరలించామని పేర్కొన్నారు.

వేగవంతంగా డిజిటల్ లైబ్రరీ నిర్మాణ పనులు

విశాలాంధ్ర-చాపాడు : మండల పరిధిలోని పల్లవోలు గ్రామ సచి వాలయం వద్ద వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఈశ్వరయ్య తెలిపారు. గ్రామ సచివాలయ సముదా యంలో భాగంగా ప్రభుత్వం రూ.16లక్షల వ్యయంతో 690 చదరపు అడుగుల విస్తీర్ణంలో లైబ్రరీ నిర్మిం చనున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

గొడ్లవీడు తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గొడ్లవీడు పంచాయతీలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలనే లక్ష్యంతోనే మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి వారి సహాయ సహకారాలతో గ్రామాలల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారని గొడ్లవీడు సర్పంచ్ బసిరెడ్డి చెన్నకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే గొడ్లవీడు పంచాయతీలో త్రాగునీటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి బోర్ వేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, పీసీ పల్లె గ్రామాలపై దృష్టి పెట్టి త్రాగునీటి సమస్యలు లేకుండా చూసేందుకే బోర్‌ను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో పారిశుధ్యం వంటి కార్యక్రమాలపైన ప్రత్యేక దృష్టి సారించాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, శిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ వెల్లడిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: లింగనిర్ధారణ వెల్లడి స్తే కఠిన చర్యలు తప్పవని డాక్టరు ప్రదాప్, డిప్యూటీ డెమో రమణమ్మలు హెచ్చరించారు. పులి వెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా డిప్యూటీ డెమో రమణమ్మ అలాగే డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బ్రూణ హత్యలు చేయడం వలన సమాజంలో మాతల్లిత అసమ తుల్యత ఏర్పడి ఆడపిల్లల సంఖ్య తగ్గడం వలన సాంఘిక దురాచారాలు పెరిగి సమాజానికి నష్టము వాటిల్లుతుందన్నారు. స్కానింగ్ సెంటర్స్ నందు లింగ నిర్ధారణ వెల్లడి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని స్కానింగ్ కేంద్రాలు మూసివేసి సంవత్సరములు జైలు లక్ష రూపాయలు జరినామా వేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీచర్స్ నాయుడు, రాజశేఖర్, పద్మనాభ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త సరస్వతి పాల్గొన్నారు.

శరణం ఘోషతో మారుమోగిన ఆర్టీపీపీ

కన్నుల పండువలా హరిహర పుత్రుడి లక్షార్చన
వైభవంగా సాగిన స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలోని ఆర్టీపీపీ వివిరెడ్డి నగర్‌లో గురువారం హరిహరపుత్రుడైన శ్రీస్వామి అయ్యప్ప లక్షార్చన కార్యక్రమం కన్నుల పండువలా జరిగింది. ఆర్టీపీపీ పరిసర ప్రాంతాల్లోని భక్తులు అయ్యప్ప మాల ధరించి కఠోరదీక్షతో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా స్వామి వారికి విశేష పూజలతో లక్షార్చన కార్యక్ర మాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. వందలాది మంది అయ్యప్పస్వామిభక్తులు పూజలలో పాల్గొని స్వామిని శ్లాఘిస్తూ ఆలపించిన భక్తిగీతాలు భక్తులను పరవశంలో ముంచెత్తాయి. మంగళవాయిద్యాలతో భక్తుల శరణలతో కాలనీ పరిసరాల్లో గ్రామోత్సవం సాగింది. శరణంఘోషతో వివిరెడ్డి నగర్ మారు మోగింది. పూజలకు అవసరమైన పుష్పాదులను ప్రత్యేకంగా బెంగుళూరు నుండి తెప్పించడం విశేషం. మధ్యాహ్నం జరిగిన అన్నదానం (భిక్ష) కార్యక్రమం లో సుమారు పదివేల మంది భక్తులు పాల్గొన్నారు. స్వామి వారు ఉత్సవవాహనం పై కొలువుదీరి భక్తులకు అభయంఇచ్చిన దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. అయ్యప్పస్వామి కీర్తనలు ఓలలాడించాయి. పూజలు గురుస్వామి రత్నం సారధ్యంలో కొనసాగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భవనాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని బేతాయపల్లె, రాచాయపేట గ్రామ పంచాయతీ కేంద్రాల్లో నిర్మాణంలో ఉన్న రైతుభరోసా కేంద్రాల భవనాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం. నాగరాజు పేర్కొన్నారు. ఇప్పటికే 80 శాతం పైగా నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులు కూడా పూర్తి చేయాలని కాంట్రాక్ట ర్లను ఆదేశించారు.

ఉక్కు పరిశ్రమ సాధనకు పోరాడాలి

విశాలాంధ్ర-ముద్దనూరు : విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి ఉక్కు పరిశ్రమను సాధించడానికి పోరా డాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ద్రావిడ సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌కుమార్, వలరాజులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో వారు ఈనెల 9వ తేదీ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేపడుతున్న పాదయాత్ర కరపత్రాలను విడుదల చేశారు.

దివ్యాంగులకు అన్నదానం

విశాలాంధ్ర - వల్లూరు : కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్‌లో ఉన్నటువంటి దివ్యాంగుల ఆశ్రమంలో వల్లూరు మండలం తప్పెట్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు సాతాని శ్రీనివాసులురెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పాతబస్టాండ్ ,సెవెన్ రోడ్స్ ,ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్నటువంటి యాచకులకు, అనాధలకు భోజనాలు ప్యాకింగ్ చేసి పంపిణీ చేయడం జరిగినది. మా తండ్రి సాతాని శ్రీనివాసుల రెడ్డి ఆత్మ ఎక్కడున్నా శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సాతాని ఆంజనేయులురెడ్డి సాతాని వెంకట రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చేతుల శుభ్రత తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రోజురోజుకు పెరుగుతున్న వైరస్‌ల ప్రభావం వలన మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యంగా ఉండాలంటే ఏడు రకాలుగా చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అని మెప్మా సీఎంఎం హరిప్రసాద్‌రెడ్డి మహిళలకు సూచించారు. గురువారం నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న కార్యాలయంలో చేతుల శుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా చేతులు అపరిశుభ్రంగా ఉంటాయని ఏదైనా ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రం చేసుకొని తినాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. కుటుంబంలోని మహిళలే కాకుండా కుటుంబ సభ్యులకు కానీ శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించి వారు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీధులో కుటుంబాలన్నీ శుభ్రత పరిశుభ్రత పాటించేవిధంగా చూసేలా డ్వాక్రా గ్రూపు మహిళలు తమ వంతు సహకారాన్ని ప్రజలకు తెలిపేలా ముందుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీఓ ప్రద్యుమ్న, ఆర్‌పీలు చంద్రకళ, ఉమ, ఇందిరమ్మ, అనురాధ, డ్వాక్రా గ్రూపు సభ్యురాళ్లు పాల్గొన్నారు.

ప్రణాళిక లేనిదే అభివృద్ధి చేయలేం: ఎంపీపీ

విశాలాంధ్ర -చెన్నూరు: ప్రణాళి కలు లేకుంటే మండ లాన్ని అభివృద్ధి పరచలేమని అందుకోసం పక్కా ప్రణాళికలు తయారు చేసుకో వాలని ఎంపీపీ చీరలు సురేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాల యంలోని సభా భవనంలోనే ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023- 24 సంవత్సరంలకు గాను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, కార్యదర్శులు, అదేవిధంగా గ్రామ సచివాలయ సిబ్బంది, సమన్వ యంగా గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్(అభివృద్ధి ప్రణాళిక) తయారు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, అలాగే గ్రామ సచివాలయ సిబ్బంది కి ఏర్పాటుచేసిన శిక్షణ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆయా గ్రామ పరిధిలోని సమస్యలను గుర్తించి అభివృద్ధి ప్రణాళిక(డెవలప్మెంట్ ప్లాన్) తయారు చేసుకోవలసిందిగా ఆయన తెలియజేశారు, దీనికి సంబంధించి మండల అధికారు లందరూ గ్రామపం చాయతీ డెవలప్మెంట్ కు సంబంధించి ప్లాన్, జిపిడిపి (అభివృద్ధి ప్రణాళిక) సమావేశంలో చర్చించిన విధంగా అభివృద్ధికి దోహదపడే విధంగా మాస్టర్ ప్లాన్ అమలు చేసి,అదే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. దీనికి సంబంధించి మండల అధికారులు , ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామ పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని కూడా గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు.

మహిళల భద్రత -రక్షణపై అవగాహన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్, ప్రొటెక్షన్ విభాగం వారి ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఎం.ఎస్. రాణి హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు, బాల్యవివాహాలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు మొదలైన సమస్యల గురించి వివరిస్తూ ఆపదలో ఉన్నప్పుడు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలను, సంరక్షణకు, భద్రతకు ఎవరిని సంప్రదించి ముందుకు వెళ్లాల్సి ఉంటుందో దానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి, ఎన్ అశ్విని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉమెన్ చైల్డ్, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప పి.పర్వీన్ నాజ్, లీగల్ కౌన్సిలర్ ఉమెన్ చైల్డ్,వెల్ఫేర్ డిపార్ట్మెంట్, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ జి రాధా, షర్మిల భాను,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో కాశిభట్ల సాయినాధ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : నీలం వారి వివాహ వేడుకలో తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశిభట్ల సాయినాధ్ శర్మ పాల్గొన్నారు. పట్టణం సొసైటీ కాలనీకి చెందిన శ్రీమతి శ్రీ పెద్ద గంగన్న కుమారుడు గంగాధర్ వివాహం హాజరైన ఇట్టెం వారి వివాహ మండలం దాదిరెడ్డిపల్లె గ్రామ వాస్తవ్యులు హనుమంత యాదవ్ కుమారుడు నాగేంద్ర యాదవ్ వివాహం కుప్పురివారిపల్లె లోని శ్రీ సాయి బాబా దేవస్థానం పట్టణం రామ్ నగర్ కాలనీ కీ చెందిన కీ.శే. బాలుగారి సుబ్బన్న కుమారుడు రాజేష్, రత్నవసంతల వివాహం కమలపురంలోని రామ్‌నగర్ కాలనీ లో పెళ్లికుమారుని స్వగృహం వద్ద జరిగిన సందర్భంగా కాశిభట్ల సాయినాధ్ శర్మ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : గుజరాత్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆరు సీట్లు చేసుకొని 13 శాతం ఓటర్లు నమోదు కావడంతో కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆమ్ ఆద్మీ పార్టీ ఎనిమిదవ జాతీయ పార్టీగా గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని ఆమ్ ఆద్మీ పార్టీ రాయలసీమ జోనల్ కన్వీనర్ సాజిద్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు కేజ్రీవాల్ విద్య వైద్యం సామాన్యులకు అందాలనే ఉద్దేశంతో పార్టీని ఆవిర్భావం చేసి ఢిల్లీ తో పాటు పంజాబ్ గోవా తదిత రాష్ట్రాలలో ఓట్ల శాతం పెరగడంతో జాతీయ పార్టీగా గుర్తింపు రావడం జరిగింది అన్నారు. ఎటువంటి లంచాలకు ఇవ్వకుండా ప్రజా అభిమానంతో ప్రజలకు అధికారులతో అన్ని సేవలు అందించాలని పార్టీ ముందుంటుందని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేజ్రీవాల్ ఆదేశాల మేరకు ఏపీలో అన్ని స్థానాలలో పోటీ పోటీలో పాల్గొంటుందని తెలిపారు సామాన్య ప్రజల కోసం ఆవిర్భావంతో కలిగిన పార్టీని బలోపేతం చేయాలని కోరారు.జాతీయ పార్టీగా ఆవిర్భావం సందర్భంగా ప్రజలకు అభినందనలు తెలుపుతున్న అన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాదా పీర్, వేంపల్లి మండల సభ్యులు పీరు భాష, సలీం, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

శిల్ప కళలపై ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థులు కేస్ స్టడీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ శిల్పకళా విభాగం విద్యార్థులు, అధ్యాపకులు కడప జిల్లా మైదుకూరు సమీపం లోని ఒనిపెంట గ్రామంలో సాంప్రదాయ ఇత్తడి కార్మికుల వర్క్ షాప్ ను సంద ర్శించారు. ఇత్తడి షీట్-బీటింగ్ కళాఖండాలు వనిపెంట క్రాఫ్ట్ అంతర్జాతీయ గుర్తింపును కలిగి ఉన్నాయని విద్యార్థులకు అక్కడి అధికారులు తెలియజేశారు. ఈ గ్రామం లో 500 కుటుంబాలు క్రాఫ్ట్ లో నిమగ్నమైనవని చెప్పారు. కళాకారుల వంటపాత్రలు, కుండలు, బకెట్లు,హుండీలు, దేవుళ్ళ విగ్రహాలు, అలంకరణ వస్తువులు తయారు చేయడంలో నిపుణులున్నారని విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో శిల్పకళా విభాగం కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, అప్పల్ నాయుడు, సుకుమార్, విద్యార్థులు, వనిపెంట బ్రాస్ ఆర్టిజన్స్ డెవలప్మెంట్ సొసైటీ, బండి ప్రసాద్, ముస్తాట్ హుస్సేన్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు

విశాలాంధ్ర-సిద్దవటం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిద్దవటంలోని ఎస్సీ బాలుర, బాలికల, బీసీ బాలుర, బాలికల వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఏబిసిడబ్ల్యూఓ బి. జ్యోతి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎస్సీ బాలికల వసతి గృహంలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ జనరల్ సర్జన్ వైద్యులు వెంకటేశ్వర రెడ్డి, గైనకాలజిస్ట్ సౌజన్య లు విద్యార్థుల ఎత్తు, బరువు చూసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిద్దవటం జెడ్పీటీసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా కష్ట కాలంలో సైతం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న పేద విద్యార్థినీ, విద్యార్థులకు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు వైద్య పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు లక్ష్మిదేవి, నాయక్, శంకరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

అంబేద్కర్ గ్రహాన్ని తొలగించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర -రాజంపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి టౌన్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రక్షణ లేదంటే ఇక సామాన్య దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన వాళ్లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్వో కార్యాలయంలో రెండు మూడు రోజుల్లో పున ప్రతిష్ట చేయకపోతే కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెనగలూరు : పెనగలూరు పంచాయతీ లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మీగడ యానాదిరెడ్డి (75) తన పొలం సమీపంలో విద్యుత్ తీగ తగిలి మృతి చెందినట్లు ఏఎస్ఐ మల్లికార్జున తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఇండ్లూరులోని తన పొలం వద్దకు బుధవారం ఉదయం బయలుదేరిన యానాదిరెడ్డి 8.40 గంట లకు బైరెడ్డి రాఘవరెడ్డి సపోటా తోట వద్ద మృతి చెందినట్లు ప్రదీప్ కుమార్రెడ్డి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచా రం అందింది. వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలా నికి చేరుకోగా యానాదిరెడ్డి అప్పటికే మృతి చెంది నట్లు నిర్ధారించారు. మోటారుకు వెళ్లే వైరు జాయింట్ వద్ద ముళ్లతంతికు తగలడంతో విద్యుత్ సరఫరా అయ్యిం ది. చెట్లలో ఉన్న ముళ్లతంతి తీగ కనిపించక పోవడం తో.. దానికి యానాదిరెడ్డి కాలు తగలడంతో విద్యుత్ సర ఫరా అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు విశ్వనాథరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేర కు పోలీ సులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ఆస్పత్రికి తరలించారు.

కులం పేరుతో దూషించడం నేరం

విశాలాంధ్ర-కలకడ : సమానత్వం మరచి కులం పేరుతో దూషించడం నేరం అవుతుందని మదనపల్లె ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ కేసప్ప అన్నారు. మండలంలోని గుడిబండ పంచాయతీ తెట్టు గ్రామానికి చెందిన కిల్లా రెడ్డెమ్మ - చలపతి దంపతులను అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులాల వారు ఇంటి స్థలం విష యంగా కులం పేరుతో దూషించినట్లు గత నెల 30వ తేదీన బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కల కడ ఎస్ఐ సిటి స్వామి కేసు నమోదు చేశారు. సదరు కేసు విచారణ నిమిత్తం బుధవారం డీఎస్పీ తెట్టు గ్రామాన్ని సందర్శించారు. కేసు నమోదుకు గల కారణాలను అడిగి తెలుసుకుని, సమస్యాత్మక స్థలాన్ని పరిశీలించారు. ఘర్షణలు, విద్వేషాలు మం చిదికాదని, గ్రామాలు ప్రశాంత వాతావరణానికి నిదర్శనమని గుర్తు చేశారు.

ఐక్యతతో సంఘం బలోపేతం

విశాలాంధ్ర-కలకడ : కార్మికుల ఐక్యతతోనే సంఘం బలోపేతం అవుతుందని జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు వెంక ట్రమణ అన్నారు. బుధవారం కలకడ పీహెచ్సీలో ఆశావర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగిం చారు. వీఆర్ఎలు, అంగన్వాడీ వర్కర్లు, ఆటో కారి కులు అన్ని సంఘాల వారు సీఐటీయూలో సభ్యులుగా ఉన్నారన్నారు. ఆరోగ్యశాఖ లోని ఆశావర్కర్లు సభ్యులుగా చేరి ప్రత్యేక యూనియన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు కనీస వేతనాల డిమాండ్, సమానపనికి సమాన వేతనం వంటి డిమాండ్లు నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడా నికి తీర్మానాలు చేసి పంపాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు నటరాజ్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-ములకలచెరువు: కోడి పందెం నిర్వహిస్తున్న శిబిరంపై సీఐ సాదిక్ అలీ ఆదేశాలతో దాడులు నిర్వహించి 12 మందిని జూదరులను అరెస్టు చేసినట్లు బుధవారం ఎస్ఐ డీవై స్వామి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని కాలువపల్లి పం చాయతీ బుద్దలవారిపల్లె సమీపంలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు చెప్పారు. దాడుల్లో జూదరుల నుంచి రూ.10,800 నగదు, 5 కోళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ములకలచెరువు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వ హి స్తున్నట్లు ఎంపీపీ సాయిలీలా, ఎంపీడీఓ అశ్విని బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం లో అన్ని శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్షి స్తారని, మం డల, గ్రామస్థాయి అధికారులు పాల్గొ నాలని కోరారు.

గోపిదిన్నెలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

విశాలాంధ్ర-తంబళ్లపల్లె : ప్రభుత్వం ఆదేశాల మేరకు 104 వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను సకాలంలో అందజేస్తున్నారు. బుధ వారం గోపిదిన్నె గ్రామ సచివాలయం లో కోసువారిపల్లె పీహెచ్సీ డాక్టర్ ప్రసన్నలక్ష్మీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. జ్వరం, దగ్గుతో బాధపడేవారికి వైద్య చికిత్స చేశారు. ఇంటిపరిసరాలు, వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఐవో రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మ్యాండూస్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-చిట్వేలి : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దర్ మురళి కృష్ణ ఎంపిడిఓ పద్మ భూషణ రెడ్డి తెలిపారు. ప్రజలు లోతట్టు ప్రాంతాలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని చేపలవేటకు వెళ్లవద్దని చెరువులు కుంటలు కాలువలు ఏవైనా తెగే ప్రమాదం ఉన్న గండి పడే అవకాశం ఏవైనా ఉన్నా వెంటనే సంభందిత అధికారులకు తెలియ జేయాలని మండల పరిధిలోని తసిల్దార్ కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అత్యవసరం పరిస్తితులలో 9848845078, 9701678023ఫోన్ చేసి సమాచారం అందజేయగలరన్నారు.

తుపానుపై అప్రమత్తతంగా ఉండండి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బంగాళాఖాతంలో తుపాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిధిలోని అధికారులకు, ప్రజలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ తుఫాన్ ప్రభావం పట్ల అప్రమత్తతపై మాట్లాడారు. తుపాను ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న మూడు రోజులు పాటు కురిసే వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే అధికారులతో సమీక్షించామన్నారు. తుపాను ప్రభావంతో నెల్లూరు, తిరు పతి, చిత్తూరు జిల్లాలతో పాటు అన్నమయ్య జిల్లాలో కూడా వర్ష సూచన ఉందన్న విష యం విపత్తు శాఖ అధికారుల సమాచారం అన్నారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త లపై కూడా వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కలిగిం చాలని సూచించామని చెప్పారు. అలాగే జిల్లా పరిధిలో ఉన్న ప్రాజెక్టులు చెరువులు కుంటల పరిస్థితులపై కూడా సమగ్ర నివేదికను అందజేయాలన్నారు. వర్షాలు అధి కంగా కురిసి వాగులు వంకలు ప్రవహించే సమయంలో వాటి మీదుగా ప్రయాణం శ్రేయస్కరం కాదన్న విషయం ప్రజలకు తెలియపరచాలన్నారు. వర్షాలు అధికమై గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలిగితే అలాంటి వారిని పునరావాస ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాద ప్రాంతాలను ఇప్పటికే గుర్తించా మని అందుకు తగిన విధంగా పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయం ఇరిగేషన్ తదితర శాఖలందరూ సమన్వయంతో సిద్ధంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

ఏడవరోజుకు 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర-పీలేరు : పీలేరులోని పెద్ద మసీదు వీధి, రైల్వే గేటు వీధిలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ" రాష్ట్రాని కి కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ లో కూల్చడాలు తప్ప కట్టడాలు లేవని విమర్శించారు. ప్రభుత్వం అవలం భిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలనే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి పట్టిందంటూ కరపత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి . శ్రీకాంత్ రెడ్డి,మల్లెల రెడ్డి బాషా,డి. సురేష్ కుమార్ రెడ్డి,ఎన్.అమరనాథ రెడ్డి,పురం రామమూర్తి,వై . రెడ్డెప్పరెడ్డి, కే . శ్రీనాథ రెడ్డి,పి. లక్ష్మీకర, పురుషోత్తం రెడ్డి,సురేంద్ర, రామక్రిష్ణా రెడ్డి, టీ ఎన్ ఎస్ ఎఫ్ ముబారక్, మిట్టమీద శివ,షౌఖత్,జాఫర్,చాన్ బాషా,కాజాపీర్,వసంతల రాజ, వరంపాటి రెడ్డెప్ప రెడ్డి,ఇస్మాయిల్,మహమ్మద్ పీర్,ఎన్టీఆర్ నఫీస్, బరుకు,రెడ్డిముని, వైన్స్ కాదర్ , యర్రం రెడ్డి,వసంతల రాజా,క్రిష్ణయ్య, రహంతుల్లా, హనీఫ్, నాగరాజ ,పద్మావతి నగర్ మురళీ మోహన్, బాబురమేష్, యర్రగుంటపల్లి అమరనాథ రెడ్డి,వై . చిన్నరెడ్డెప్ప రెడ్డి, గాండ్ల విజయ్ కుమార్ కుమార్,సుబ్బయ్య, అభిద్,పాలమంద రెడ్డి బాషా,కటారి సురేష్, కె .సుధాకర్, వెంకటరమణనాయుడు, అప్పస్వామి, భాస్కర, చంద్ర, కప్పరం చంద్రయ్య,గూడరేవుపల్లి నాగరాజ,మునాఫ్,అబ్బవరం శ్రీనివాసులు, మహేష్, యర్ర శీనా, మస్తాన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీసీలను ఆదరించిన టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకుంటే.. జగన్ రెడ్డి అడుక్కుతినేలా చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అను బంధ సంఘం బిసిసాధికార కమిటీ రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి అన్నారు.తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ. తెలుగుదేశం పాలన అంటేనే బీసీల రాజ్యం.బీసీలరాజ్యాధికారాన్ని నాశనం చేస్తున్న ఈ జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమ గీతం పాడాలి. బీసీల బాంధవుడైన నారా చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరముం దన్నారు.. అందుకోసం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తా అనుక్షణం శ్రమించాలన్నారు. వైసీపీ నాయకులు జయహోబీసీ పేరుతో ఒక బూటకపు కార్యక్రమానికి సిద్ధమయ్యారని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం పార్టీ నినాదాన్ని కాపీ కొట్టడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికఆహారం పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేయ వ్యాధిగ్రస్తులకు గురువారం మాజీ జడ్పీ టీసీ యర్రపురెడ్డి జయ మ్మ క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు ఆత్మవిశ్వాసంతో మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరు నెలల క్రమం తప్పకుండా వాడితే పూర్తిగా అరికట్టొచ్చు అని సూచించారు. అదేవిధంగా మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేము ముందుండి సహాయం చేస్తామని మండల ప్రజలకు భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా వైద్యులు సునీల్ కుమార్ నాయక్ దాత యర్రపురెడ్డి జయమ్మను హాస్పిటల్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, డాక్టర్ సునీల్ కుమార్,తోపాటు క్షయవ్యాధి నివారణ సూపర్వైజర్ నాగేశ్వర, ల్యాబ్ సూపర్వైజర్ గంగన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమరెడ్డి సుండుపల్లి పంచాయతీ సెక్రెటరీ సురేష్,మాజీ ఎంపీటీసీ శకుంతల, భగీరథ రెడ్డి రామిరెడ్డి, మల్లీ రాజు, మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో బిజెపి గెలుపు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుం డుపల్లి రెండు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో బీజే పీ, గుజరాత్ వరుసగా ఏడవ సారి అత్యధిక మెజారిటీ తో అధికారం లోకి రావడాన్ని హర్షిస్తు న్నాము. భారత దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గుజరాత్‌లో అత్యధిక మెజారిటీ ఇవ్వడం జరిగిందని ఈ గెలుపును బీజేపీ సుండుపల్లె శాఖ స్వాగతిస్తున్నదని బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజలు యదావిధిగా ప్రభుత్వ మార్పును కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జగదీష్ స్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, సీనియర్ నాయకులు, వెంకట్రామరాజు, గోపాలరాజు, రెడ్డయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

విశాలాంధ్ర-చిట్వేలి : గ్రామ పంచాయితీలలో వంద శాతం ఇంటిపన్నులు వసూలు చేయాలని రాజంపేట డివిజనల్ పంచాయితి అదికారి నాగరాజు ఆదేశించారు. గురువారం చిట్వేలి ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్సులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం ప్రతిరోజు గ్రామాలలో చేపట్టాలని ప్రతి గ్రామంలో పన్నులు వసూలు చేయాలన్నారు. అలాగే చెత్త నుండి సంపద కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ రెడ్డి, ఈవోఆర్డీ రమణ, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేయండి

విశాలాంధ్ర - రామాపురం : గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో హైదర్ వల్లి అన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో గురువారం సర్పంచులకు ఎంపీటీసీలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంబంధించి 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు ఈనెల 31 లోపల సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న అవసరాలను గుర్తించి సర్పంచులు ఎంపీటీసీల ఆధ్వర్యంలో నివేదికలో సిద్ధం చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధి కూలీలకు పనులు కల్పించడం. మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాసన వెంకటరమణ మండల ఉపాధ్యక్షుడు రవి శంకర్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు అధికారులు ఏపీఎం రెడ్డమ్మ. ఏపీఓ సురేంద్ర నాథ్ రెడ్డి. కార్యదర్శులు. వీఆర్వోలు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఎస్పీ అనుమతి ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో జమ్మలమడుగు ప్రాంతం కన్నతీర్థం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేయడానికి పోలీసులకు ఎందుకు అనుమతి ఇవ్వలేదనీ నిరాకరించడం చాలా దారుణమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కడప జిల్లా పోలీస్ యంత్రాంగం తిరస్కరిస్తూ తుంగలో తొక్కేస్తున్నారనీ ఇది రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని జగన్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని 9 నుండి 13వ తారీకు వరకు జరిగే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో అన్ని మండల తాసిల్దార్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

పౌరహక్కుల సభలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర -మదనపల్లి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పౌర హక్కుల సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున సందర్భంగా డిసెంబర్ 24వ తేదీ గుంటూరులో పౌర హక్కుల సభలను జరుపుకుంటున్న శు భ సందర్భంగా గురువారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో కరపత్రాన్ని క్రాంతి చైతన్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1970 సంవత్సరంలో రాజ్య హింస తీవంగా అమలు చేస్తున్న తరుణంలో ప్రజా ఉద్యమకారులపై ఫైన ఆనాటి జలగం వెంకట్రావు ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యాధులు ఉద్యమకారు లు ప్రారంభమైన పౌర హక్కు సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడలో మహాసభలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసులు జీవీ రమణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-కెవిపల్లి: గర్భవతులు ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లెళ్ళ మంద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని నూతనకాల్వ సచివాలయం పరిధిలోని ఫ్యామిలీ కాన్సెప్ట్ లోభాగంగా రోగులకు, బీపీ, షుగర్, గర్భినీలకు,పాలిచ్చే తల్లులకు చికిత్సలు చేస్తూ 104 ఆరోగ్యసేవలు ఉపయోగిం చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది,యంఎల్ హెచ్ ప్ర తిభ,హేల్త్, అసిస్టెంట్, రమణ, సూపర్వేజరు, గీతా కుమారీ, ఏయన్ యం,శశికళ, ఆశాలు అంగన్వాడీ కేంద్రము సిబ్బందీ పాల్గోన్నారు.

ఆర్‌బీకే కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

విశాలాంధ్ర -గుర్రంకొండ: రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ జిల్లా అధికారి ఉమామహే శ్వరి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు ఈ పంట నమోదు ఎరువుల నిల్వ రిజిస్టర్ల పనితీరు వేరుశనగల విత్తనాల సరఫరా రైతుల పట్ల వ్యవసాయ అధికారులు పనితురు పట్ల ఆరా తీశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయిలో ఎల్లవేళలా అధికారులు రైతులకు అందుబాటు ఉండా లన్నారు అలాగే ఎరువుల దుకాణాలలో నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులపై దృష్టి సారించి అరికట్టాలని ఎరువుల దుకాణంలో ఎక్కువ ధరలకు ఎరువులు రైతులకు అందజేస్తే చట్టపరమైన చర్యలు వారిపై కేసు నమోదు రైతు భరోసా కేంద్రాల పనితీరుపై సంతోష వ్యక్తపరిచారు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏవో రత్నమ్మ నవాజ్ పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాటశాలలు అభివృద్ధి

విశాలాంధ్ర- పెద్ద మండ్యెం: మండలంలో పాట శాలలు నాడు నేడు కార్యక్రమం ద్వారా పనులు వేగవంతంగా జరుగు తున్నాయి అని మండల ఎం పిపి అన్నారు. అభివృద్ధి కి నోచు కొని పాతశాలలు అని వైఎస్సార్సీపీ. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాలు ద్వారా ప్రజలకు సంచేమ పలలు నాడు నేడు ద్వార స్కూల్ అభివృద్ధి చెందినాయి. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్నాయి అని ఇంత అభి వృద్ధి జరిగిన ప్రతి పక్షాలు ప్రభుత్వం ఫై విస ప్రచారాలు చేస్తున్నాయి చేసిన అభివృద్ధి పరజలకు తెలియ చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు విశ్వనాథ పెద్దమండెమ్, బాష, కంటి విశ్వనాథ, చంద్రమోహన్ రెడ్డి, బయ్య రెడ్డి ఎంపీటీసీలు జయరాం . రుక్మనంద రెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ -రైల్వేకోడూరు : భూ వివాదాల పరిష్కార మే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసు లు పేర్కొన్నారు. గురువారం ఉదయం రాఘవరాజు గ్రామ పంచాయ తీలోని గంగరాజుపురం గ్రామంలో తాసిల్దారు బి రామమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 సంవత్సరాల తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు రక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూ హక్కుతో రైతులు శాశ్వత ప్రాతిపది కన ప్రయోజనాలు పొందవచ్చన్నారు. భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా అత్యంత పారదర్శక విధానంలో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.తాసిల్దారు రామమోహన్ మాట్లాడుతూ వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా గంగరాజు పురం గ్రామంలో పారదర్శకంగా రిసర్వే చేసి 48 మందికి భూ యజమానులకు భూహక్కు పత్రాలు అందించామన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు దశలవారీగా అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.భూ హక్కు పత్రాలలో క్యూఆర్ కోడ్,యూనిక్ ఐడెంటిటీ నెంబర్,మ్యాప్ తో సహ సమస్త వివరాలు ఉంటాయన్నారు. వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, జెడ్పిటిసి రత్నమ్మ, డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మానస, హేమంత్, సర్వేయర్ సుదర్శన్, విఆర్ఓ నరేంద్ర, పంచాయతీ సెక్రెటరీ మహేష్, మాజీ సర్పంచులు సుబ్బమ్మ, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ నాయకులు రాజారెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

స్పేస్ రాడార్‌లో విద్యార్థులు రాణించాలి

విశాలాంధ్ర-కురబలకోట: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీ అండ్ సైన్స్ కళాశాల నందు స్పేస్ రాడార్ టెక్నాలజీస్ అధ్యాపకుల కు మరియు విద్యార్థులకు అవగహన వర్క్షాప్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ జి. విశ్వనాథన్, విశ్రాంతి డైరెక్టర్, ఇస్రో రాడార్ డెవలప్మెంట్ యూనిట్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పేస్ రాడార్ టెక్నాలజీస్ ను ఉపయోగించి మనం అంతరిక్షం లో ర్యాకెట్ ప్రయోగాలను మరియు వాటి పనితీరులను వివరించినారు. ముందుగా ప్రొఫెసర్ జి. విశ్వనాథన్ మాట్లాడుతూ భారతీయ అంత రిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష పరిశోధనల కోసం భారత ప్రభుత్వం నెలకొల్పిన సంస్థ అని, ఇస్రోగా ప్రసిద్ధమైన ఈ సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అగ్రగామి అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది అన్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, చీఫ్ సైటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, కోఆర్డినేటర్ యూ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో గిరి ప్రదర్శన

విశాలాంధ్ర -మదనపల్లి: గిరిప్రదక్షిణకు శ్రీ కృష్ణ ఆలయానికి వచ్చే భక్తులు సాం ప్రదాయ ప్రకారం పురుషులు పంచి కట్టతో మహిళలు చీరలో రావాలని ఆలయ కమిటీ తరఫున గురువారం తెలియజేరు ఈ యొక్క గిరిప్రదక్షిణ గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయం నుండి హరి నామ కీర్తనలతో మొదలయ్యి అనపగుట్ట, అన్నమయ్య సర్కిల్, అమ్మ చెరువు మిట్ట, ఏసీ గోడౌన్ ముందర శ్రీవారి నగర్.2 శ్రీవారి నగర్ లక్ష్మీ నరసింహ స్వామి గుడి ముందరగా మన గిరి ప్రదర్శన జరుగుతుంది. ఈ యొక్క గిరిప్రదక్షిణ కు మూడు కిలోమీటర్లు 40 నిమిషాలు వ్యవధి పడుతుంది. వచ్చే మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద స్వామివారికి పూజ చేసి గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయం చేరుకోబడు తుంది. ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీకృష్ణ ఆలయ కమిటీ, గోవర్ధనగిరి, వారు తెలిపారు.

కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలకు హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: డివిజన్ పరిదిలో జరిగిన కళా ఉత్సవ్ 2022 పోటీలలో గాలివీ డు బాలుర ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.కుమార్ నాయుడు (జానపద గేయం) ,కే.రెడ్డిబాబు(జానపద నృత్యం) కే.శ్రీహరి(తబల), ఆర్.జశ్వంత్(త్రీడీ ఆర్ట్) విభాగాల్లో విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వీరు రాయచోటి డైట్ కళాశాల నందు జరుగు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి హేయం

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా పుంగనూరులో పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసిపి నేతలు దాడి చేయడం హేమమైన చర్య అని యాదవ సంఘం నాయకులు పిండిబోయిన కేశవ యాదవ్,మిరియం వెంకటరత్నం యాదవ్, మల్లెల సుబ్బరాయుడు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం బీసీ కులాలకు పెద్ద పేట వేయడం జరుగుతుందంటూ నే మరోవైపు బీసీ నేతలపై దాడులు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాల నేతలు ఏకమై ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రవికుమార్, కృష్ణ యాదవ్,ఆనంద్, భారతాల శ్రీధర్ యాదవ్, సుబ్బరాయుడు, ఈశ్వర్, రాజేష్,రమేష్, గోపి, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో చేరిన పీలేరు టిడిపి మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పీలేరు టిడిపి మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి, అనుచరులు వైసీపీలో చేరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వారిని వైసీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు. జీవి శ్రీనాథ్ రెడ్డి ని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి,సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లారు. రానున్న ఎన్నికలలో పీలేరులో వైసిపిని మరింత బలోపేతం చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన తెలిపారు. జీవి శ్రీనాథ్ రెడ్డి తో పాటు ఆయన అనుచర వర్గం కృష్ణారెడ్డి, ఉమాకాంత్ రెడ్డి,నరేంద్ర రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డి లతోపాటు పీలేరు సర్పంచ్ హబీబ్ భాష, 16వ వార్డు సభ్యులు అబిద్ పాల్గొన్నారు.

పశువులను అపహరించి అడవి మాంసం పేరుతో అమ్మకాలు

విశాలాంధ్ర-రామాపురం : అడవికి సమీపం లో ఉన్న గ్రామాల్లో నుంచి మేత కోసం చుట్టుపక్కల పల్లెల నుంచి పశువులను అడవి ప్రాంతానికి తోలుతారు. కొందరు వ్యక్తులు ఇదే అదునుగా చూసుకొని బర్రెలను ఆవు లను సంహరించి అడవి మాంసం అంటూ పట్టణాలకు గ్రామాలలో కొంత మంది యువకులు అమ్ముతున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకెళ్తే రామా పురం మండలం మండలం గువ్వల చెరువు హరిజనవాడ చెందిన పశువుల యజమానులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యక్తులు అడవి దగ్గరగా ఉన్న పొలాన్ని గుత్తకు తీసుకొని అక్కడే ఉంటున్నారని. గువ్వల చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రతిరోజు ఆవులను గేదెలను మేకలను అడవికి తోలుతూ ఉంటారు. ఇదే అదునుగా చూసుకుని కొంతమంది యువకులు వాటిని చంపి ఆ మాంసాన్ని గువ్వల చెరువు. కడప. రాయచోటి పట్టణాలకు ఈ మాంసాని అడవి మాంసం అని విక్రయిస్తున్నట్లు బాధితులు తెలిపారు. గువ్వలచెరువు హరిజనవాడకు చెందిన వండాడి నర్సింలు. ఓబులేసు. పుల్లయ్య. గంగులమ్మ. చెంగయ్య. మరో ఐదు మంది కలసి తమ పశువులు ఎందుకు కనిపిరాకుండా పోతున్నాయి అని .కొందరు అడివి ప్రాంతం వైపు వెతికారు. అడివి అనుకొని ఉన్న పొదల్లో బర్రెలను చంపి వాటి తలకాయలు వాటి గెట్ కాళ్లు వాటి ఖలేజా తదితర వస్తువులను వదిలేసి అక్కడే నీళ్లప్యాకెట్లు కాళీ మందు బాటిల్స్ ను దాని అనుకొని ఉన్న మోటర్ బైక్ ను కూడా గుర్తించి బైక్‌పై రక్త మరకలు గుర్తించామని బాధితులు వాపోతున్నారు. కొంత మంది వ్యక్తులపై అనుమానం ఉన్నదని రామపురం పోలీసులకు రెండు రోజుల క్రితం గ్రామస్తులు ఫిర్యాదు. వారం రోజుల క్రితం గోల్ చెరువులో కడప పట్టణాల్లో కూడా మాంసాన్ని అమ్మినట్లు బాధ్యతలు తెలుపుతున్నారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు రెండు రోజులు పాటు వాటిని చంపి వాటి మాంసాన్ని మేగం. కనితే మాంసమని. ప్రజలను నమ్మించి అమ్మినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని రామాపురం పోలీసులు కూడా ఫిర్యాదు చేసి అక్కడ ఉన్న మోటార్ బైక్ ను కూడా వారికి అప్పజెప్పినట్లు బాధ్యతలు తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్ఐను ఎవర్ని కొండారెడ్డిని ఎవరైనా కోరగా చెందిన కొంతమంది పశువుల యజమానులు తమ పశువులను అడవి ప్రాంతంలోనే చంపి కొందరు మాంసాన్ని అమ్ముతున్నారని ఫిర్యాదు చేశారని అక్కడ ఉన్న బైక్ను కూడా తమ స్వాధీనంలో ఉన్నట్లు ఆయన తెలిపారు ఈ విషయాన్ని విచారించి కేసు నమోదు చేస్తామన్నారు.

పండుగలా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అన్నమ య్య జిల్లాలో 63వ సంవత్సరం పండగల జరుపుకోవాలని రాయచోటి మాసాపేట మార్కెట్ యార్డ్ నందు వికలాంగుల సమా వేశం జరిగింది ఈ సమావేశం వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ సమావే శానికి హాజరైన డాక్టర్ రెడ్డన్న శ్రీకృష్ణదేవరాయలు, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు రావడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 3 అనేది వికలాంగులకు ఒక పండగ లాంటిదని ఈ పండగ ప్రతి ఒక్క దివ్యాంగులు కార్యక్రమం చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డన్న మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమము రంగారెడ్డి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాలు ఇట్లే ఆయన కొనసాగించాలని ఆయన పట్ల మేము సహాయసహారాలు అండదండలుగా నిలుస్తామని సారు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని భుజాలపై నేర్చుకుని రంగారెడ్డి ప్రతి ఒక్కరు సంవత్సరము కూడా ఇది కాకుండా కష్టపడి ప్రోగ్రాం చేస్తూ వికలాంగులు గుర్తిస్తున్నాడంటే ఆయనకు మేమెంతో గర్వంగా ఆ సహాయ సహకారాలు ఆయనకు ఉంటాయని తెలియజేశారు అదేవిధంగా సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు గారు మాట్లాడుతూ వికలాంగుల అందరూ ఎంత ఇదిగా ప్రోగ్రాం చేస్తూ ఇంతమంది ఇక్కడ హాజరైనారంటే మాకు ఎంతో గర్వకారంగా ఉంది ఈ రంగారెడ్డి గారు మాతో రైతు సంఘం కూడా రైతులకు కూడా ఎంతో కష్టపడుతున్నాడు ఈ వికలాంగులకు కూడా మేము కూడా అండదండలు ఉండి వాళ్లకు ఎంతవరకు అయినా పోరాటాలు చేస్తామని వాళ్లకు రావలసిన హక్కులు సాధిస్తామని ఆయన అన్నారు ఈ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు ఏదైనా పథకాలు పెట్టేటప్పుడు ఏదో ఒకటి ముడిపెట్టి చేయొద్దని ప్రభుత్వాలకు ఆయన తెలియజేస్తూ ప్రతి ఒక్క వికలాంగుడు కూడా వికలాంగుడని ప్రభుత్వాలు గుర్తించాలని ఇప్పటికైనా ఈ వికలాంగుల పైన షరతులు మానుకొని పద్ధతిగా చేయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసులు అదేవిధంగా సుజాతమ్మ వికలాంగుల నాయకులు ఇతర జిల్లాల నుంచి వచ్చినటువంటి వికలాంగుల అందరూ కూడా ఈ కార్యక్రమా న్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పట్లు పంపిణీ అన్నదానం నిర్వహించారు.

రీసర్వే భూ హక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూ హక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి..వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ ఓ సత్యనారాయణ, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, తదితరులు పాల్గొన్నారు. సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ వారాల తరబడి వాయిదాలు వేయకుండా మిగిలిన రీసర్వే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని, ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తి పరిచేలా, వారి భూ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉండాలన్నారు. ఈ సర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రక్షాళన అవుతుందని రికార్డులు, డేటా అంతా స్వచ్ఛీకరణ జరుగుతుందని చెప్పారు. ఈ అంశాలను అధికారులు దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని సూచించారు. రీ సర్వే అనంతరం కొలత రాళ్ల పని పూర్తిచేయాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కుదారులకు జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని, మరో వారంలో 22వేల పత్రాలు జారీచేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్ణీత గడువు లోగా మ్యుటేషన్లను తీసుకోవాలని, ఇప్పటివరకు పెండింగులో ఉన్నవాటిపై ఎప్పటికపుడు చర్యలు చేపట్టాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, 9-2 నోటీసులు, 22-ఏ లేయర్ చాలా గ్రామాల్లో త్వరగా పూర్తిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్యూరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ కొన్ని గ్రామాల్లో పికప్ చేయాలన్నారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు వాలంటీర్ పోస్టులకు అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం ఎంపీడీవో నరసింహులు తెలిపారు. దుద్యాల గ్రామంలో బీసీ మహిళ, మోటకట్ల గ్రామంలో బీసీ మహిళ , శెట్టిపల్లి గ్రామంలో ఒకటి బీసీ మహిళ ,మరొకటి బీసీ జనరల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు నేటి నుండి డిసెంబర్ 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు .15వ తేదీ దరఖాస్తుల పరిశీలించి 16, 17వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అక్రమ కేసులకు భయపడం..

ఉక్కు పాదయాత్ర కొనసాగిస్తాం: సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : 'ఎన్ని అడ్డంకులు ఎదురైనా అక్రమ కేసులు బనాయించినా భయపడం ఉక్కు పాదయాత్ర కొనసాగిస్తాం.. తగ్గేదేలే' అని సీపీఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ సాధన కోసం జమ్మలమడుగు వద్దనున్న కన్యాతీర్థం నుంచి కడప కలెక్టరేట్ వరకు ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య నేతృత్వంలో జరుగు తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు అనుభవిస్తున్న హక్కులు చట్టాలు ఆషామాషీగా రాలేదు, ఎందరో త్యాగధనుల పోరాటఫలిత మేనన్నారు. కార్మికులతో ఆడుకుంటే తిరుగుబాటు తప్పదన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు పోతే అనుకున్న లక్ష్యాలు సాధిస్తామన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రోత్సహించాల్సింది పోయి ఉక్కు పాదయాత్రను అడ్డుకోవడం శోచనీయమన్నారు. ప్రాంతాల మధ్య, నాయకుల మధ్య విభేదాలు సృష్టించి ఓట్లు సీట్ల రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ నుండి ఎమ్మెల్యేలు మొదలుకొని ముఖ్యమంత్రిలు, ప్రధానమంత్రులు, రాయలసీమ అభివృద్ధి గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పడితే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది పైగా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంద న్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా నిర సనలు, ప్రదర్శన లు చేపట్టే హక్కును రాజ్యాం గం కల్పిం చిందన్నారు. దీనిని అడ్డుకోవడం పోలీసు లకు తగదన్నారు. పోలీసులు రాజ్యాం గానికి, చట్టానికి లోబడి పని చేయా లన్నారు. నిర్బం ధాలకు పాల్పడితే ప్రజలు ఊరు కోరని హెచ్చరించారు. కడప ఉక్కు పరిశ్రమ కోసం ముగ్గురు ముఖ్యమంత్రులు ఏ ఒక్కరు నిర్మాణాన్ని చేపట్ట లేదన్నారు. ఉక్కు పాదయాత్రకు అడ్డు తగిలితే వైసీపీ ప్రభుత్వానికి సమాధి కడతా మన్నారు.ఉక్కు పరిశ్రమ ఉద్యమంలో పల్లె నుండి పట్నం వరకు ప్రతి ఒక్కరూ పాదయాత్ర వైపు అడుగులు వేసి ప్రభుత్వ పెద్దలకు కళ్ళు తెరిపించాలన్నారు. మన బిడ్డల భవిష్యత్తు మన కండ్ల ముందరే శూన్యం చేసే పాలక ప్రభుత్వాలను నిగ్గదీసి అడగకపోతే అంధకారం తప్పదన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని సాధించుకోవడమే సీపీఐ ఏకైక లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం శివరామకృష్ణదేవర, సీపీఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామకంఠం సర్వేను వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామకంఠం సర్వేను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్ లతో జగనన్న పల్లె వెలుగు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా గ్రామకంఠం భూముల సర్వే, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్ కుమార్, డిపిఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా గ్రామకంఠం రీ సర్వేను పక్కాగా నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణాలలో స్టేజిల వారీగా ప్రతివారం తప్పనిసరిగా ప్రగతి ఉండాలన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం సహిత విద్య, పాఠ శాల ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు అంగవైకల్యం ఉంటే అది శరీరంలో కేవలం ఒక భాగానికి మాత్రమేనని, శరీరానికి అంతా కాదన్నారు. వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారిలో ఉన్న ప్రత్యేక కళను ప్రోత్సహించాలన్నారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మేనరిక వివాహాలు చేసుకోకూడదని అలా చేసుకుంటే అంగవైకల్యంతో పిల్లలు పుడతారన్నారు. మేనరిక వివాహాలు చేసుకున్న వారు గర్భం దాల్చిన మూడు నెలల లోపల రేడియాలజీ స్కానింగ్, టిఫ్ఫా స్కానింగ్ చేసుకోవాలని ప్రమాదకర బిడ్డ అయితే వెంటనే అబార్షన్ చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నటరాజన్ మాట్లాడుతూ అంగ వైకల్యంతో పుట్టిన వారిని అవహేళన చేయరాదని వీలైతే వారికి సహాయం చేయాలని హితవు పలికారు. ప్రత్యామ్నాయ పాఠశాల సమన్వయకర్త దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు రెండు మూడు సంవత్సరాల వరకు తమ అంగవైకల్య పిల్లలను సంరక్షిస్తారని ఆ తర్వాత ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకొని ఇతరుల వలే వారు సమాజంలో బతకడానికి ఉచితంగా డాక్టర్ల ద్వారా పరీక్ష చేయించి వారికి తగిన ఉపకరణాలు అందిస్తుందన్నారు. అంగ వైకల్యంతో పుట్టిన వారిని అవహేళన చేయకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వారిని ప్రోత్సహిం చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణ నిర్ధారణ శిబిరం 4 చోట్ల నిర్వహించామన్నారు. అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైలైజేషన్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ అంగవైకల్యంతో పుట్టిన పిల్లల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారికి ఉపకరణాలు అందజేస్తూ వారి అంగవైకల్యం మరిచిపోయేలా చేస్తున్నా చాలామంది తల్లిదండ్రులు ఆపథకాలను, అవకాశాలను ఉపయోగించు కోవడం లేదని ఆవేదన చెందారు. అనంతరం ప్రత్యేక పిల్లలకు డాక్టర్ల ద్వారా హియరింగ్ ఆడియోలజి, విజువలీ ఇంపైర్డ్, సెరిబ్రల్ పాల్సీ ఆర్థో మూడు విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక పిల్లలకు వారి అంగవైకల్యాన్ని బట్టి వారికి తగిన ఉపకరణాల కోసం సిఫార్సు చేస్తూ పై అధికారులకు పంపారు. సుమారు మూడు నెలల తర్వాత ప్రత్యేక అవసరాల పిల్లలకు వారికి తగిన ఉపకరణాలు పంపిణీ చేస్తారన్నారు. ఈ శిబిరంలో తమ ప్రత్యేక పిల్లలతో పీలేరు నియోజక వర్గంలోని వాయల్పాడు, కలకడ, కెవిపల్లి, కలికిరి, పీలేరు మండలాల నుండి వందలాది మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ ఎం.సుజాత, డాక్టర్ కుసుమ కుమారి, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీ దివ్య, ఆడియోలజిస్ట్ ఆర్.త్రిలోక్య, భవిత పాఠశాల జి.సుబ్రమణ్యం, దరణిజ, లక్ష్మి నేతాజీ ధనలక్ష్మి ఉమాపతి రెడ్డి ప్రసాద్, సి.ఆర్.పి మురళీధర్ రాజు పాల్గొన్నారు.

తుపాను ప్రభావంతో జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-పీలేరు: కాలానుగుణంగా జరిగే ఆకస్మిక వాతావరణ మార్పుల నుండి మనల్ని మనం రక్షించుకునే నైపుణ్యం ప్రతి ఒక్కరికి అవసరమని 104 సంచార వైద్య సర్వీసుల వైద్యాధికారి డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. గురువారం ముదుపుల వేముల గ్రామంలో నిర్వహిస్తున్న ఫామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ లో భాగంగా రెడ్డివారిపల్లి గ్రామంలో తుపాన్ ఉధృతి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య వివరిస్తూ వాతావరణ శాఖ , హెచ్చరికల దృశ్య నాలుగు దినాలు బలమైన ఈదురు గాలులతో కూడిన భారి నుండి అతి భారి వర్షాలు కురుస్తాయనే హెచ్చరిక దృష్ట్యా అందరం అవగాహనతో కూడిన మెలకు వలు పాటించాలని కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, సి.హెచ్.ఓ. నాగముత్యం, ఏ.యన్.యం.వసుందర, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దొనకొండ గంగా భవాని రథోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు : మండలం లోని అరవీడు గ్రామం రెడ్డివారిపల్లె,కసిరెడ్డిగారిపల్లె గ్రామాల సరిహద్దులో కుషావతి నదీ తీరాన వెలసిన శ్రీ దొన కొండ గంగా భవానీ అమ్మవారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో పౌరోహితుల బృందం నూతనంగా ఏర్పాటు చేసిన రథాన్ని శాస్త్రోక్తంగా హెూమాలు,పూజలు నిర్వహించి రథోత్సవం నిర్వహించారు.అనంతరం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకున్నారు.

సమాజ సేవా పురస్కార్ కు మున్సిపల్ అర్ఐ మల్లికార్జున

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సమాజ సేవా పురస్కార్ -2022 కు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున ఎన్నిక అయ్యారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న 144 స్వచ్ఛంద సంస్థలకు,వ్యక్తులకు ప్రపంచ మానవ హక్కుల సంఘం పురస్కారాలు ప్రకటించింది. ప్రపంచం మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిశంబర్ 10 న నెల్లూరు లో జరిగే కార్యక్రమం లో అవార్డును అర్ ఐ మల్లిఖార్జున తెలిపారు.భారత కేంద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఢిల్లీ ముఖ్య అధికారి శ్రీనివాస రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి,మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అవార్డు ను అందుకొనున్నట్లు తెలిపారు.తన సేవలను గుర్తించి అవార్డు ప్రకటించడం ఆనందంగా వుందన్నారు.

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కమాండింగ్ ఆఫీసర్

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని బోయినపల్లి లో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలను గురువారం 5వ ఆంధ్రా ఎన్.సి.సి గర్ల్స్ బెటాలి యన్ కమాండింగ్ ఆఫీసర్, తిరుపతికి చెందిన మేజర్ టి మంగై , ఆఫిషియేటింగ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నూతనంగా ఏర్పడిన ఎన్.సి.సి సెంటర్ ను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ తో పాటు ఎన్.సి.సిని కలిగి ఉంటే మిలటరీలో ప్రవేశపరీక్ష లేకుండా కమాండింగ్ ఆఫీసర్ గా అర్హత పొందవచ్చు అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఎన్.సి.సిలో కూడా రాణించడం ఎంతో ముఖ్యమన్నారు. అంతకు మునుపు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవి నారాయణ 5వ ఆంధ్రా ఎన్.సి.సి గర్ల్స్ బెటాలియన్ ఆఫీసర్ కు స్వాగతం పలికి తమ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల అభివృద్ధికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లి దండ్రు లకు, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని వారు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్, ఎన్.సి.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ బి నాగముని, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఆర్. శాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సాయినాధుని మహోత్సవం

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని నీలకంఠ రావుపేట సమీపం లోని దర్గారనగుల్లో వెలసిన సద్గురు దర్గా వద్ద గురువారం సాయిబాబా పల్లకి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో ఈ మహోత్సవానికి పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య స్వామి భక్తులు పాల్గొన్నారు.

రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్త పూత గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గురువారం మహి ళా డిగ్రీ కళాశా లలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తం గ్రూపు నిర్ధారణ పరీక్షలను నిర్ణయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హైదర్ అలీ నిర్ధారణ పరీక్షలను పర్యవేక్షణలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ విశ్వ ప్రసాద్ రక్తం గ్రూపు నిర్ధారణ ఆవశ్యకతను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. లక్ష్మీ రెడ్డి, ఎస్ విజయలక్ష్మి, నవనీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 12 , 13 తేదీలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని ఉన్నత పాఠశాలలలో సైన్స్ ఎగ్జిబిషన్ మండల నోడల్ హెడ్ మాస్టర్ నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలోని అన్ని ఉన్నత పాఠశాలలు ఈ ప్రదర్శనలో పాల్గొనాలన్నారు. ఒక్కొక్క పాఠశాల ఒక థీమ్ కు ఒక ప్రాజెక్టు చొప్పున ఐదు ప్రాజెక్టులు ప్రదర్శించాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయులంతా ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఉన్న పాఠశాలలు కూడా తమ ప్రాజెక్టులు ప్రదర్శించాలన్నారు. విద్యార్థుల చేత ఈ ప్రదర్శనలను తిలకింపజేయాలన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

పాదయాత్రకు ఎస్పీ అనుమతివ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం జమ్మలమడుగు వద్దనున్న కన్యాతీర్థం నుంచి కడప కలెక్టరేట్ వరకు ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య నేతత్వంలో జరగనున్న శాంతియుత పాదయాత్రకు జిల్లా ఎస్పీ అనుమతి ఇవ్వాలని ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ డిమాండ్ చేశారు. గురువారం పల్లెలో ఓబులవారిపల్లి మండల కేంద్రంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ సందర్భంగా నాగమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని పోలీసులు తుంగలో తొక్కేసి జగన్ రాజ్యాం గాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు పాదయాత్రకు అనుమతి ఇవ్వని పక్షంలో సంబంధిత కార్యాలయాలు వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఓట్లు రాజకీయాలు పక్కన పెట్టి అన్ని పార్టీలు ఉక్కు పరిశ్రమ సాధనకు కలిసి రావాలని కోరారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సహకరింకుంటే నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మాల మహానాడు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమ య్య జిల్లా కేంద్రంలోని రాయ చోటిలో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై వెంటనే చర్యలు తీసు కోవాలని మాల మహానాడు ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లింగం నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డా,బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజా సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అదే రోజు రాత్రి విగ్రహాన్ని మాయం చేశారన్నారు. జరిగిన సంఘటనపై విచారించి చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కు, పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహం దొంగలిచారు అంటే మనదేశంలో ఉన్న కోట్లాది మంది నీ అవమానిచడం అన్నారు ,అంబెద్కర్ భారత దేశ ప్రజలకోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయులు అన్నారు, విగ్రహం ఎవరూ మాయం చేశారో వారిని వెంటనే అరెస్ట్ చేసి తిరిగి విగ్రహాన్ని అదే స్థలంలో ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో రెండవ శనివారం, ఆదివారం, ఉద్యోగులు, విద్యార్థులు,కార్మికులు విరివిగా పాల్గొనాలని రిలే నిరాహార దీక్షలు చేస్తామని పిలుపునిచ్చారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఎయిడ్స్ మహమ్మారిని సమన్వ యంతో తరిమి కొట్టాలని కొండపల్లి నటరాజ బృందం వీధి నాటకం ద్వారా స్థానికు లలో చైతన్యం తీసుకు వచ్చారు.గురువారం కోడూరు టౌన్ లో పాత బస్టాండ్ వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణచైతన్య ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం పర్యవేక్షణలో కొండపల్లి నటరాజ బృందం చే వీధి నాటకం జరిగింది. అది ఒక నిశ్శబ్ద ప్రళయం, అకస్మాత్తుగా విలయం సృష్టించే ఉపద్రవం దానికి తన మన అనే భేదం లేదు, చిన్న పెద్ద అనే విచక్షణ లేదు, పసిపిల్లలు, స్త్రీలు అనే కనికరం అంతకన్నా లేదు, మనిషిని నిస్సత్తువ చేసి నిశ్శబ్దంగా కబళించి వేసే ఈ ఉపద్రవం పేరే ఎయిడ్స్ పై వీధి నాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, జోగిణి వ్యవస్థ, ఆధునిక యాంత్రిక జీవనశైలి పాశ్చాత్య జీవన విధానం మద్యం, మత్తు పానీయాలు, డ్రగ్స్ కు బానిసలు అయిన వారు ఈ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణకు నిర్విరామంగా కృషి చేయాలన్నారు.ఎయిడ్స్ పై ఇలాంటి వీధి నాటకాల ద్వారా చాలావరకు స్థానికులలో చైతన్యం వచ్చిందన్నారు. అందువలన ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ సాధక్ మస్తాన్, సిడిఎస్ ఓఆర్ డబ్ల్యూ డి వెంకటేష్, ఎల్ డబ్ల్యుఎస్ రామసుబ్బారెడ్డి, పిఇ లు సునీత,వాసు, లక్ష్మి తదితరులు వీధి నాటకం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

బిజెపి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర -రాజంపేట: గుజరాత్ రాష్ట్రంలో వరుసగా ఏడవసారి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్ట బోతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. గురువారం రాజంపేట పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలను తీసుకొని కాంగ్రెస్ పార్టీ తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్ని ఉచితాలు పెట్టినా గుజరాత్ ఓటర్లు నమ్మలేదన్నారు. నరేంద్ర మోడీ పట్ల రాష్ట్ర ప్రజలు కనపరిచిన ప్రేమ అభిమానం ఎప్పటికీ మరువలేనిద న్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి.సుభద్ర, మండల అధ్యక్షులు డి ప్రభావతి, బిజెపి సీనియర్ నాయకులు గాదెల శ్రీనివాసులు, టి. హరిప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు భవిషెట్టి రెడ్డయ్య, రాజంపేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్, రాజు రాజంపేట పట్టణ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు రవికుమార్, బిజెపి నాయకులు అరుణ్ కుమార్ హరి తదితరులు పాల్గొన్నారు.

కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం పాదయాత్ర ను జయప్రదం చేయండి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈ నెల 9 నుంచీ 13 వరకూ కన్యతీర్థ ము నుంచీ.. కడప కలెక్టరేట్ వరకు ఐదు రోజుల పాటు ఉక్కు ఫ్యాక్టరీ కోసం జరిగే పాదయాత్ర ను విద్యార్థులు, యువకులు, నిరుద్యో గులు జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) అన్నమయ్య జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ తెలిపారు. మాసా పేటలోని ఐటీ ఐ విద్యార్థులతో కలిసి వారు ఉక్కు ఫ్యాక్టరీ పాదయాత్ర కు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ కడప జిల్లా లో ని జమ్మల మడుగు దగ్గర ఉన్న బ్రాహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి అయితే కడప, అన్నమయ్య జిల్లాలోని నిరుద్యోగులకు మాత్రమె కాకుండా రాయలసీమ లోని నిరు ద్యోగు ల అందరికీ ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని, ఉక్కు ఫ్యాక్టరీ కి పునాదులు పడి దాదాపు 15 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకూ దాన్ని పూర్తి చేయకుండా ఫ్యాక్టరీ పేరు చెప్పి ఇక్కడ ఉన్న ఖనిజ సంపదను అంతా బళ్ళారి కి తరలించు కు పోయారే తప్పితే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పాలకులు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పాటు పడాలన్నారు.

మాండూస్‌తో అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దారు

విశాలాంధ్ర -రాజంపేట: మాండూస్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎం. సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ కలెక్టర్ పిఎస్ గిరిష ఆదేశాల మేరకు రానున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ప్రమాదాల జరగకుండా, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. చెరువులు, వాగులు, వద్దకు పిల్లల్ని పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని తెలియజేశారు. ప్రజలు ఏదైనా సమాచారం పంపాలి అనుకుంటే ఈ క్రింది ఫోన్ నెంబర్ 9959667588 కు మెసేజ్ ద్వారా కానీ ఫోన్ ద్వారా గాని తెలియజేయాలన్నారు.

రాష్ట్రంలో సగం.. టీడీపీలో మనం

- మూడున్నరేళ్ల తర్వాత బిసిలపై జగన్ రెడ్డి కొత్త డ్రామా
- 'ఇదేం ఖర్మ'తో తెలుగు తమ్ముళ్ల నిరసన

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని గాంధీ రోడ్డు, కడియాల వీధి, అత్తారు వీధి, కటువ కాలువ వీధి,రంగనాయకులు వీధి, చిన్నమ్మ చేను, ప్రాంతాల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో టీడీపీ నాయకులు ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం పై నిరసన చేపట్టారు. రాష్ట్రంలో బిసిలు టీడీపీ వైపే ఉన్నారని వైసీపీ ఎన్ని సభలు, సమావేశాలు పెట్టినా టీడీపీ డిఎన్ఏ బిసి లని అది గుర్తించు కోవాలని అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 14 వేల కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు బిసిలకు ఖర్చు పెట్టారన్నారు.43 నెలల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో సమాధానం చెప్పాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. బిసి సబ్ ప్లాన్ గాలికి వదిలేశారని, ఎక్కడ బిసిలను ఉద్ధరించే కార్యక్రమాలు ఈ 43 నెలల్లో చెయ్యలేదని, 56 కార్పొరేషన్లు అని పెట్టారు.. బడాయి కబుర్లు తప్ప ఒక్క రుపాయి ఖర్చు పెట్టారా?56 కార్పొరేషన్ల చైర్మన్ పదవులు కూడా అయిపోయాయని, ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, బలహీనవర్గాలను మోసం చేశారన్నారు. కొంతమంది చేత చంద్రబాబు నాయుడు, లోకేష్ ని తిట్టించి పైశాచిక ఆనందం పొందు తున్నారన్నారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తీసుకుని వచ్చి ఉన్నత స్థానాలకు తీసుకెళితే దాన్ని చంద్రబాబు నాయుడు 34 శాతం తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు నాయుడు 34 శాతం తీసుకెళితే దానిని 24 శాతానికి జగన్ రెడ్డి తగ్గించారని, దాని వల్ల 16,800 మంది బిసి సోదర సోదరీమణులకు వచ్చే పదవులను పోగొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి బాబురెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి,మల్లెల రెడ్డి బాషా,డి. సురేష్ కుమార్ రెడ్డి, ఎస్.మరనాధ రెడ్డి, పురం రామమూర్తి, వై.రెడ్డెప్పరెడ్డి, నల్లారి రియాజ్ , మహమ్మద్ పీర్, స్పోర్ట్స్ మల్లి, షౌకత్,జాఫర్,చాన్ బాషా,ఇస్మాయిల్, రమాదేవి, లక్ష్మీకాంతం, రెడ్డిముని,రహంతుల్లా,చెన్నారెడ్డి కాలనీ హరి ,పద్మావతినగర్ మురళీ మోహన్, బాబురమేష్, యర్రగుంటపల్లి అమరనాథ రెడ్డి, వై. చిన్న రెడ్డెప్ప రెడ్డి, బుజ్జి,గాండ్ల విజయ్ కుమార్, సహదేవ రెడ్డి ,సుబ్బయ్య, అభిద్,కేజీస్ రెడ్డి బాషా, కటారి సురేష్, కె. సుధాకర్, కోటపల్లి చిన్నా, అప్పస్వామి, భాస్కర, హరి, వై.శ్రీనివాసులు, కప్పరం చంద్రయ్య, మునాఫ్, సందీప్, బిందు కుమార్, అబ్బవరం శ్రీనివాసులు, మహేష్, యర్ర శీనా, మస్తాన్, క్రాంతి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.